


బుధవారం 8 అక్టోబర్ 2025 పేజీలు : 10

# ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వాహనే లక్ష్యం



- జిల్లా ప్రజలు ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి ఉండాలి..
- ఎన్నికల విధుల గురించి జిల్లా పోలీసు అధికారులకు, లీగల్
- అడ్వైజర్ రాములు గారి ద్వారా శిక్షణ
- తరగతులు జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.

# జడ్పీ స్థానం కోసం ముగ్గురి ప్రయత్నం

2

జడ్పీటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యతను ఇక టీపీసీసీ తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో మండలాలలో జడ్పీటిసి అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్టు తెలుస్తుంది. ఈనెల 5 వరకు ప్రతి మండలం నుంచి జడ్పీటిసి లుగా పోటీ చేయాల్సిన అభ్యర్థుల పేర్ల నుంచి గుణగణాలను, సీనియార్టీని, డబ్బు, పలుకుబడిని గుర్తించి ముగ్గురు చొప్పున పేర్లను టిపిసిసికి పంపించడంతో సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల డిసిసి అధ్యక్షులను, స్థానిక ఎమ్మెల్యేలను ఇంచార్జి లను ఆదేశించిన సంగతి తెలిసిందే.



## బ్యాంకర్లు నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించాలి



3

# 'బెల్ట్' ఫుల్



3

# కిరాణా షాపుల్లో వాటర్ బాటిల్ కంటే క్వాటర్ బాటిల్ ఎక్కువ.

- బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారుల చర్యలేవి.
- ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం ఎందుకు?
- కిరాణా షాపు పేరుతో జోరుగా బెల్ట్ షాపులు.

# జడ్పీ స్థానం కోసం ముగ్గురి ప్రయత్నం

- మదన్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మైపాల్ రెడ్డి
- ఇక జడ్పిటిసి అభ్యర్థుల ఫైనల్ ఎంపిక టిపిసిసి చేతిలోనే
- జడ్పిటిసి అభ్యర్థులకు సీనియారిటీ, డబ్బు, పలుకుబడి ఉండాల్సిందే
- ప్రతి మండలం నుంచి ముగ్గురు పేర్లు పంపిన ఎమ్మెల్యేలు ఇంచార్జులు
- ఈనెల 5వ తేదీ వరకే టీపిసిసికి పంపిన అభ్యర్థుల పేర్లు
- జనరల్ రిజర్వ్ కారణంగా అభ్యర్థుల ఎంపిక జటిలం
- హైకోర్టు తీర్పుతో ఎన్నికలకా బ్రేకా

జడ్పిటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యతను ఇక టీపీసీసీ తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో మండలాలలో జడ్పిటిసి అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్లు తెలుస్తుంది. ఈనెల 5 వరకు ప్రతి మండలం నుంచి జడ్పిటిసి లుగా పోటీ చేయాల్సిన అభ్యర్థుల పేర్ల నుంచి గుణగణాలను, సీనియార్టీని, డబ్బు, పలుకుబడిని గుర్తించి ముగ్గురు చొప్పున పేర్లను టిపిసిసికి పంపించడంతో సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల డిసిసి అధ్యక్షులను, స్థానిక ఎమ్మెల్యేలను ఇంచార్జి లను ఆదేశించిన సంగతి తెలిసిందే.





**మెదక్ ప్రతినిధి అక్టోబర్ 07, (ప్రజాజ్యోతి) :** జడ్పిటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యతను ఇక టీపీసీసీ తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో మండలాలలో జడ్పిటిసి అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్టు తెలుస్తుంది. ఈనెల 5 వరకు ప్రతి మండలం నుంచి జడ్పిటిసి లుగా పోటీ చేయాల్సిన అభ్యర్థుల పేర్ల నుంచి గుణగణాలను, మ సీనియార్టీని, డబ్బు, పలుకుబడిని గుర్తించి ముగ్గురు చొప్పున పేర్లను టిపిసిసికి పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి డిసిసి అధ్యక్షులను, స్థానిక ఎమ్మెల్యేలను ఇంచార్జి లను ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనితో జడ్పిటిసి లుగా పోటీ చేసే అభ్యర్థులంతా ఎమ్మెల్యే, ఇంచార్జి ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లుగా తెలుస్తుంది. జడ్పిటిసిలుగా గెలిచిన అభ్యర్థులనే జిల్లా పరిషత్ చైర్మన్లుగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించి నియమించాల్సి ఉంటుంది. జిల్లా పరిషత్ చైర్మన్లు రాష్ట్రస్థాయిలో ప్రభుత్వానికి గుర్తింపు తేవాల్సిన అవసరం ఉంటుంది. అందుకే ఈ వ్యవహారాన్ని ఆషామాషీగా కాకుండా రాష్ట్రస్థాయిలో టీపీసీసీ ఆధ్వర్యంలో పేర్లను నిర్ణయించి పోటీకి దించాలని ప్రభుత్వం యోచిస్తున్నది. అందుకే ఎవరికి పడితే వారికి టికెట్లు ఇవ్వకుండా పకడ్బందీగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలుస్తుంది. జడ్పీ చైర్మన్ ల ఎంపికను ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకుంటున్నందుకే ప్రతి మండలం నుంచి రిజర్వేషన్ల ఆధారంగా పోటీ చేసే ముగ్గురి పేర్లను టిపిసిసికి పంపించాలని సూచించింది. ఇందులో కాంగ్రెస్ పార్టీలో పని చేసిన సీనియార్టీ, డబ్బు ఖర్చు పెట్టి ఆర్థిక స్తోమత, ప్రజలలో ఉన్న పలుకుబడి, అభ్యర్థి గుణగణాలను పూర్తిగా పరిశీలన వేసుకొని ముగ్గురి చొప్పున పేర్లను రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి పంపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈనెల 5వ తారీఖు వరకే ఈ పేర్లను పంపించాలని ముఖ్య మంత్రి తెలపడంతో మండలాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య తీవ్రమైన పోటీ నెలకొన్నట్లుగా తెలుస్తుంది. ఇప్పటికే ప్రతి మండలం నుంచి ముగ్గురు లేదా నలుగురు వరకు అభ్యర్థులు పోటీలో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. వీరి నుంచి స్థానిక ఎమ్మెల్యేలు ముగ్గురు చొప్పున పేర్లను సేకరించాల్సి రావడంతో జడ్పిటిసి అభ్యర్థులంతా ఎమ్మెల్యేల ఇంచార్జి ల ఇళ్ల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నట్టుగా ప్రచారం జరుగుతున్నది.

**కొల్చారం,తుప్రాన్,మనోహరబాద్ అభ్యర్థుల ఎంపిక జటిలం**

బీసీ రిజర్వేషన్లపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టు,సుప్రీంకోర్టు లకు కొందరు వ్యక్తులు వెళ్లగా సుప్రీంకోర్టు గత రెండు రోజుల క్రితం అభ్యంతరాన్ని డిస్మిస్ చేసిన విషయం తెలిసింది.కాగా నేడు హైకోర్టులో ఇరువురి వాదనలు విన్న తర్వాత తీర్పు ఎలా ఉంటుందో దానిని బట్టి ఎన్నికలు జరుగుతాయా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. అయితే ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఉన్న నేపథ్యంలో కొల్చారం,తుప్రాన్, మనోహర బాద్ మండలాల జడ్పీటీసీ స్థానాలు ఆన్ రిజర్వేషన్ కావడంతో కొల్చారం స్థానాన్ని మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి,తుప్రాన్ స్థానాన్ని ఉమ్మడి జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్ రెడ్డి, మనోహర బాద్ స్థానం ఓసీ ఉమెన్ కావడంతో జిల్లా సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కూల మహిపాల్ రెడ్డి సతీమణి కవిత లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులు వారి కోసం పట్టుబట్టడంతో ఎంపిక జటిలంగా మారింది. జిల్లా పరిషత్ చైర్మన్ చేయడానికి ఏ మండలం నుంచి జెడ్పిటిసి ని ప్రభుత్వం గుర్తుస్తుందో ఇంకా పూర్తిస్థాయిలో స్పష్టత రాలేదు . ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ముందుగానే నిర్ణయించినా జడ్పిటిసి లతో పాటు ఎంపీపీ పదవులను కాంగ్రెస్ అభ్యర్థులు గెలుచు కోవాల్సి ఉంటుంది. అప్పుడు పేర్లు పరిశీలనలో ఉన్న అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకుంటారా లేక ఇతర పార్టీల నుంచి కానీ, ఇండిపెండెంట్ లుగా కానీ పోటీ చేస్తారా అనే విషయం ప్రశ్నలుగానే మిగిలి ఉంటున్నాయి. డబ్బు పలుకుబడి ఉన్న వ్యక్తులు తాము ఆశించిన పదవి రాకుంటే ఇతర పార్టీల నుంచి టికెట్లు పొంది పోటీలో ఉండే అవకాశం ఉన్నట్లుగా ప్రజలలో ప్రచారం జరుగుతున్నది.

## వరిలో దోమ పోటు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

కే వి.కె తునికి శాస్త్రవేత్తలు



కొల్చారం, అక్టోబర్ 7, (ప్రజాజ్యోతి) పంటల పరిశీలనలో భాగంగా కె వి కె తునికి శాస్త్రవేత్తలు రవికుమార్, ప్రతాప్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి వరిగుంతం, సంగాయిపేట్ గ్రామాలలో వరి పొలాలను పరిశీలించి దోమపోటు గుర్తించడం జరిగింది. దోమపోటు సోకిన వరి పొలాలు దూరం నుండి చూస్తే ఎర్రగా సుడులు సుడులుగా ఎండిపోయినట్టు ఉంటుంది అని తెలిపారు. ఈ లక్షణాలను గుర్తించిన రైతులు వెంటనే త్రి ఫ్లూ మెజాపీరి ఎం 94 ఎం ఎల్ ఎకరాకు, బి పి హెచ్ ( వరిలో నుండి దోమ నివారణ) అనే మందును పిచ్ కారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ పరిశీలనలో మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, ఏ ఈ ఓ రోజా, రైతులు పాల్గొన్నారు.

## సి జె ఐ బి ఆర్ గవాయ్ పైదాడి చేసిన దుండగుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నా:ఖేడ్ కెవిపియస్ ఆధ్వర్యంలో నిరసన



**కల్హే ర్. 7 అక్టోబర్ ప్రజా జ్యోతి** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని ఈ ఘటనను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) తీవ్రంగా ఖండిస్తుందని కెవిపియస్ ఆధ్వర్యంలో నా:ఖేడ్ అంబేద్కర్ భవనం దగ్గర నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు మాట్లాడుతు సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ సనాతన ధర్మం ముసుగులో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనే సీజేఐపై భౌతిక దాడి కి పాల్పడటం దేశ చరిత్రలోనే చీకటి రోజని అత్యున్నత న్యాయస్థానాలలో కూడా మతోన్మాద మూకల దాడులు ఆగట్లేదన్నారు దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి అనేక కీలక తీర్పులు ఇచ్చే జస్టిస్ గవాయ్ దళితుడు కావడం వల్లే ఈ వివక్షకు ఒడిగడుతున్నారనిచెప్పారు అట్టడుగు వర్గాలు అత్యంత స్థానాల్లో ఉండటాన్ని మతోన్మాదముకలు జీర్ణించుకోలేవని సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తే ఎవరికైనా ఈ గతి పడుతుందంటూ న్యాయవాది రాకేష్ కిషోర్ ప్రధాన న్యాయమూర్తి పై బెదిరింపులకు పాల్పడ్డాడని చెప్పారు సనాతనధర్మం గురించి వాదించండి చర్చించండి అని జస్టిస్ గవాయి పేర్కొన్నప్పటికీ భౌతిక దాడికి పాల్పడటం హేయమైన చర్య అని జస్టిస్ గవాయిపై దాడి కేవలం ఒక వ్యక్తి మాత్రమే చేసింది కాదన్నారు అది ప్లాన్ ప్రకారం మతోన్మాద ముసుగులో జరుగుతున్న భౌతిక దాడులని తక్షణమే ఈ దాడికి పాల్పడిన సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దు చేయాలని అతనిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుంది ఈ ఘటనను దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని కేవీపీఎస్ కోరుతుందన్నరు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే సేవ సమితి డివిజన్ అధ్యక్షులు యస్, నర్సింలు, కెవిపియస్ జిల్లా సహాయ కార్యదర్శి యస్, గణపతి, అరుణ్, రఘు,రమేష్. శశికాంత్ తదితరులు పాల్గొన్నారు

## పశువైద్య ఉపకేంద్రంపై ఆకస్మిక తనిఖీ...

పలు రికార్డులు పరిశీలించిన పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీశ్రీలి




**మనోహరాబాద్, అక్టోబర్ 07( ప్రజా జ్యోతి )**మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లాకల్ గ్రామంలోని పశువైద్య ఉపకేంద్రాన్ని తూప్రాన్ పశువైద్యాధికారి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీశ్రీ మంగళవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు తదితరాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు, సేవల నాణ్యతపై వివరాలు సేకరించారు. పశువైద్య సేవల పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆమె తెలిపారు. సబ్ సెంటర్ ఇంచార్జి వెటర్నరీ అసిస్టెంట్ మల్లేశం పాల్గొన్నారు.

# హక్కులు సాధించేవరకు సమ్మె కొనసాగిస్తాం

**డైలీ వైజ్, కాటినిజెంట్ వర్కర్ల జేఏసి రాష్ట్ర కన్వీనర్ మాదే పాపారావు**

**26వ రోజు గిరిజన కాలేజీ హాస్టల్ ముందు వర్కర్ల ఆందోళన**

**మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 07 :** హక్కులు సాధించుకునే వరకు సమ్మె కొనసాగిస్తామని తెలంగాణ డైలీ వైజ్, కా టినిజెంట్ వర్కర్ల జేఏసి రాష్ట్ర కన్వీనర్ మాదే పాపారావు హెచ్చరించారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ స్కూల్స్ పనిచేస్తున్న డైలీ వైజ్, కా టినిజెంట్ వర్కర్ల జేఏసి ఆధ్వర్యంలో వర్కర్లు మంగళవారం మెదక్ లోని గిరిజన కళాశాల హాస్టల్ ముందుచేపట్టిన సమ్మె 26వరోజుకుచేరింది. వీరిసమ్మెకు మద్దతు తెలిపి సమ్మె లో పాల్గొని మాదే పాపారావు మాట్లాడుతూ 26రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యే లను కలిసి తమ గోడు చెప్పుకున్నామని, అయినా వారిలో చలనం రావడం లేదని ఆరోపించారు. తమేమి గోంతెమ్మ కోరికలు కోరడం లేదని, తమకు న్యాయ బద్దంగా ఇవ్వాల్సిన బెనిఫిట్స్ మాత్రమే అడుగుతున్నామన్నారు. 212 జీవో ను సవరించి 2014 నాటికి ఐదెండ్లు సర్వీస్ ఉన్న వారందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. కొత్త మెనూ పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికులను పెంచలన్నారు. పూర్తికాలం



పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం, ఐడి కార్డులుఇవ్వాలన్నారు. కార్మికులకు రూ 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలని కోరారు. ఏండ్ల తరబడి అనేక సమస్యలతో సతమతమవుతున్నామని, వేంటనే సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం యూనియన్ ప్రధాన కార్యదర్శి జె. సునంద కోశాధికారి ఏ. మాధవి సలహాదారు నూనె శేఖర్ ఉపాధ్యక్షులు డి. సువర్ణ సభ్యులు భూలక్ష్మి, జ్యోతి, పెంటమ్మ, రజిత, కిషన్, సురేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 07 :** ప్రభుత్వ ,ప్రైవేటు బ్యాంకర్లు నిర్దేశించిన రుణా లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ బ్యాంకు అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా బ్యాంక్ అధికారులతో గూగుల్ మిట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా అంటేనే వ్యవసాయ ఆధారిత జిల్లా అని, ఈ సంవత్సరం అధిక మొత్తం కంటే ఎక్కువగా వర్షాలు పడడం వల్ల ఖరీఫ్- రబి సీజన్లో సమృద్ధిగా పంటలు పండే అవకాశం ఉందన్నారు. డిసెంబర్ మాసం కల్లా 80 శాతం రుణ లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు ప్రతి బ్రాంచ్ ను,ప్రతి సెక్టార్ ను టార్గెట్ గా చేసుకొని నిర్దేశించిన రుణాల లక్ష్యాలను సాధించాలన్నారు. వ్యవసాయ ,పారిశ్రామిక, స్వయం సహాయక ,ముద్ర, ఎమ్మెస్ ఎం ఈ , సూక్ష్మ, చిన్న ,మీడియం ఎంటర్ప్రైజెస్, ల



నిర్దేశించిన రుణాలను ఆర్బిఐ నిబంధనల మేరకు, ప్రజా అవసరాల కొరకు అందించాలన్నారు. బ్రాంచ్ ల వారీగా బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడి నిర్దేశించిన రుణాల లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ... డిఆర్డిఏ శ్రీనివాసరావు, బ్యాంక్ అధికారులు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూము, ఓట్ల లెక్కింపుకు కేంద్రం ఏర్పాట్లను పరిశీలన

**జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్**

**మెదక్ ( ప్రజాజ్యోతి ) ఎంపిటిసి, జడ్పిటిసి , సర్పంచ్ ఎన్నికల** నేపథ్యంలో గురుకుల పాఠశాల /జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు ,ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు



కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో ఎల్లయ్య,మెదక్ ఆర్డీవో రమాదేవి, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు తదితరులు ఉన్నారు.

## వాల్మీకి జీవితం..అందరికీ ఆదర్శం

**కలెక్టర్**

**ఇతిహాసాల్లో మొదటిది రామాయణం**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి) 07 అక్టోబర్** :వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.జిల్లా కలెక్టరేట్లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు రామాయణ, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణమని వాల్మీకి మహర్షి చూపిన బాటన ప్రతి ఒక్కరూ నడిచి నీతి నిజాయితీతో జీవించాలన్నారు. మానవతా విలువలను, ఉన్నతమైన అంశాలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుందని, అటువంటి గొప్ప కావ్యాన్న రచించిన మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకుంటు న్నామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ.

**ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ. పౌష్టిక ఆహారం గర్భిణీ స్త్రీల ఆరోగ్య నిర్వహణ విధి విధానంపై అవగాహన సదస్సు..**

**సి డి పి ఓ ఎన్ సుజాత**




**కల్హే ర్. 7. అక్టోబర్ ట(ప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లో. బాచుపల్లి అంగన్వాడి టీచర్ సెక్టార్ లో పోషణ మాసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నారాయణఖేడ్ ప్రాజెక్టు సిడిపిఓ. ఎన్ సుజాత మాట్లాడుతూ పాలిచ్చే తల్లులకు మరియు గర్భిణీ స్త్రీలకు కిశోర బాలికలకు పోషకాహారం చాలా అవసరం అని సూచించారు అదేవిధంగా మన ఇంట్లో ఉండేటటువంటి చిరుధాన్యాలు మరియు ముతకధాన్యాల వల్ల అనేక రకాల పోషకాలు ఉంటాయని వాటిని మనం సక్రమంగా వినియోగించుకోవడం వల్ల నారాయణఖేడ్ ప్రాజెక్టు ఏ సిడిపిఓ శ్రీ సుశీల మాట్లాడుతూ పోషకాహార విలువలను తెలియజేశారు మరియు పోషకాహారం తీసుకోవడం వల్ల వచ్చే లాభాల గురించి వివరించారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ ప్రాజెక్టు కల్హే ర్ సెక్టర్ సూపర్వైజర్ శ్రీమతి ప్రమీల మరియు మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్షియల్ స్పెషలిస్ట్ పి నర్సింహులు మరియు అంగన్వాడీ టీచర్స్ సునీత. స్వప్న. మీరా. సుజాత. నాగలక్ష్మి. ఆయాలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# భారతదేశ అత్యున్నత ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేదు.!

సామాన్యుడి పరిస్థితి ఏంటి?.

నారాయణ ఖేడ్ బార్ అసోసియేషన్ న్యాయవాది అలిగే జీవన్.

**కల్హే ర్. 7. అక్టోబర్ ప్రజా జ్యోతి...** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతదేశానికి చీకటి రోజులు త్వరలో రానున్నాయని వాటి సంకేతకాలను అగ్రవర్ణాల వారు చూపిస్తున్నారని ఉదాహరణగా జరిగిన సంఘటన దేశ అత్యున్నత సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పై దాడికి యత్నించిన వ్యక్తిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఖేడ్ బార్ అసోసియేషన్ సభ్యులు, సామాజిక ఉద్యమ నేత అలిగే జీవన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒక కేసు విచారణ సందర్భంగా వాదనలు వినిపిస్తున్న లాయర్ రాకేష్ ఏకంగా చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి చేసేందుకు యత్నించాడు. తన షూను తీసి సీజేపై విసిరేందుకు ప్రయత్నించగా అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, తోటి లాయర్లు అప్రమత్తమై తనను అడ్డుకున్నారు. భారత దేశ న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి దేశ ప్రజలను కలచివేసింది. ఈ ఘటనను పలు పార్టీల నేతలు, ప్రముఖులు ఖండించాలని కోరుతూ, మన దేశ న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న గౌరవనీయులపై దాడి చేసి భయపెట్టే ఈ నీచమైన ప్రయత్నాన్ని ఖండించడానికి మాటలు సరిపోవని అన్నారు.ఇది మన దేశ చరిత్రలో ఒక చీకటి రోజని ఇలాంటి పిరికిపంద దాడులతో తాను వెనక్కి తగ్గబోనని ధైర్యంగా ప్రకటించిన మన అజేయమైన భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ గారికి దేశ ప్రజలు మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. న్యాయవాది, అలిగే జీవన్ భారతదేశానికి ఉన్న బలహీన బడుగు బలగాలకు హరిజన గిరిజన వర్గాలకు అగ్రకులాల వారు చేసిన దౌర్జన్యం పై నీడైనా కనువిప్పు కలగాలని భారత రాజ్యాంగ పరీక్ష పరిరక్షణ కొరకు అందరు కంకణ బద్ధులై కలిసికట్టుగా



ఉండాలని దేశ అత్యుత్తమ స్థానమైన సుప్రీంకోర్టు న్యాయ ప్రధానమంత్రి పై జరిగిన సంఘటన పూర్తిగా ఖండించదగినదని వెల్లడించారు

# కిరాణా షాపుల్లో వాటర్ బాటిల్ కంటే క్వాటర్ బాటిల్ ఎక్కువ.




**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల కేంద్రంలో గల రెండు వైన్స్ లు ఉండగా అక్కడినుండి బెల్ట్ షాపు నిర్వాహకులు గ్రామాలలో అమ్మడానికి జోరుగా మద్యం సరఫరా చేస్తున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న కిరాణా షాపుల్లో వాటర్ బాటిల్ కంటే వాటర్ బాటిల్ లో ఎక్కువ కనిపిస్తున్నా పరిస్థితి. ఎన్నికలు మరో కొన్ని రోజుల్లో ఉండగా గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం ఎన్నికలు జరిగే వేల గ్రామాలలో ఉన్న బెల్టు షాపులలో కోటర్లు తాగి కొట్లాడే పరిస్థితి ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారం ఎక్సైజ్ అధికారులకు మాత్రమే కానీ కొండాపూర్ మండల విషయంలో వైన్స్ యజమానులకు ఎక్సైజ్ అధికారులు సపోర్టుగా ఉండి బెల్ట్ షాపులు నడిపిస్తున్నారా? లేక చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా? అనే ప్రశ్న గ్రామాలలో నెలకొంది. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యం వీడి వైన్స్ యజమానులపై చర్యలు తీసుకొని గ్రామాల్లో బెల్ట్ షాపులు మూసివేయాలని మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పార్టీ ఆవిర్భావం నుండి పదేపదే టికెట్ మల్లెపల్లి వెళ్ళడంతో గుంతపల్లి నేతలు అసంతృప్తి.

మల్లెపల్లి బి ఆర్ఎస్ టికెట్ గుంతపల్లి వైపే ?



**కొండాపూర్ ప్రజా జ్యోతి** గుంతపల్లి, గోపులారం, మల్లెపల్లి మూడు గ్రామాలకు ఒక ఎంపీటీసీ కాగా ఈసారి టిఆర్ఎస్ బి ఆర్ ఎస్ టికెట్ గుంతపల్లి నేతలకే దక్కనుందా?కొండాపూర్ మండలంలోని మల్లెపల్లి ఎంపీటీసీ స్థానానికి ఈసారి గుంతపల్లి గ్రామం వైపు అధిష్ఠానం చూపిన సంకేతాలు స్పష్టంగా కనబడుతున్నాయి. మల్లెపల్లి, గోపులారం, గుంతపల్లి ఀ మూడు గ్రామాలకు కలిపి ఒక ఎంపీటీసీగా ఉన్న ఈ ప్రాంతంలో, ఇప్పటివరకు గుంతపల్లి గ్రామానికి టిఆర్ఎస్ (ప్రస్తుతం బి ఆర్ ఎస్) నుండి ఎంపీటీసీ టికెట్ దక్కలేదు. పార్టీ ఆవిర్భావం నుండి పదేపదే టికెట్ మల్లెపల్లి, వైపే వెళ్ళడంతో గుంతపల్లి నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈసారి తమ గ్రామానికి అవకాశం రావాలని బలంగా కోరుతున్నారు. సుమారు 1200 పైగా ఓట్లు గుంతపల్లిలో ఉండటంతో, పార్టీ గెలుపు సమీకరణాల్లో ఈ గ్రామం కీలక భూమిక వహిస్తుందని చెబుతున్నారు. పార్టీ టికెట్ ఇస్తే "గెలిపించి మాట నిలుపుకుంటాం" బి ఆర్ఎస్ నాయకులు హామీ ఇచ్చినట్లు సమాచారం. అధిష్ఠానం కూడా గ్రామస్థుల పట్టుదల, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటూ గుంతపల్లి వైపే టికెట్ మల్లించే అవకాశాలు బలంగా ఉన్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య



**సంగారెడ్డి , అక్టోబర్ 7 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయపిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు శిశు గృహ ,సఖి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య తనికి నిర్వహించటం జరిగినది. ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు.మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.

# పత్తి రైతు కు మద్దతు ధర కొరకు స్లాట్ బుకింగ్ తప్పనిసరి

**ఈ మల్లేశం ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, మార్కెటింగ్ శాఖ**

**లక్ష్యాన్ని అధిగమించాలి**

**వ్యవసాయ అధికారులు, మార్కెట్ కమిటీ కార్యదర్శులకు కపాస్ కిసాన్ యాప్ పై శిక్షణ**




**సగారెడ్డి , అక్టోబర్ 7 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**పత్తి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సీసీఐ కి పత్తి విక్రయించాలంటే కపాస్ కిసాన్ యాప్ లో తప్పనిసరిగా స్లాట్ బుక్ చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఈ. మల్లేశం అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కపాస్ కిసాన్ యాప్ పై వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ ల అధికారులకు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రియాజ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఈ. మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పత్తి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సీసీఐకి పత్తి విక్రయించాలంటే రైతులు ముందుగా కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని సిసిఐ కేంద్రానికి పత్తిని తీసుకెళ్లాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం ఈ సీజన్లో పత్తి కొనుగోళ్ల కోసం కొత్త “కపాస్ కిసాన్” యాప్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఈ ఏడాది క్వింటాలు నాణ్యమైన పత్తికి రూ. 8110 రూపాయలు మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నూతన యాప్ పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో వివరాల నమోదు తో సందేహాల నివృత్తి కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ 18005995779 కేటాయంచినట్లు తెలిపారు. ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని యాప్ లో రైతు పేరు, జెండర్, పుట్టిన తేదీ, ఆధార్ నంబర్, గ్రామము, రైతు పట్టాదార్ పాస్ పుస్తకం నెంబర్, పంట సాగు చేసిన సర్వే నెంబర్, విస్తీర్ణం కులము, ఫోన్ నెంబర్ తదితర వివరాలను నమోదు చేసి రైతు ఫోటోని అప్లోడ్ చేస్తే స్లాట్ బుకింగ్ తేదీ వస్తుందని ఆరోజు రైతులు తమ పత్తి పంటను సీసీఐ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకు వెళ్లాల్సి ఉంటుంది అన్నారు. పత్తి కొనుగోలులో దళారీ వ్యవస్థ ను నిర్మూలించి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందించడంలో కపాస్ కిసాన్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ యాప్ పై వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ సిబ్బంది తమ పరిధిలోని రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి రైతులందరూ ఈ యాప్ లో తమ వివరాలు నమోదు చేసుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లాలోని వ్యవసాయ సహాయ సంచాలకులు, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, సిబ్బంది, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి ప్రతి అధికారి కృషి చేయాలి

**అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**



లిజిల్లా ప్రజా పరిషత్ లో ఫ్లయింగ్ స్కాడ్, జోనల్ అధికారులు, స్టాటికల్ సర్వే లైన్స్ టీం సభ్యులు, సహాయ వ్యయ పరిశీలకులకు శిక్షణ లిపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్ లతో శిక్షణ సంగారెడ్డి , అక్టోబర్ 7 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిది :- స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా జరగడానికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికలు-2025 నేపథ్యంలో జిల్లాలో ఎంపిక చేసిన ఫ్లయింగ్ స్కాడ్ టీం సభ్యులకు , జోనల్ అధికారులు, స్టాటికల్ సర్వే లైన్స్ టీం సభ్యులు, సహాయ వ్యయ పరిశీలకులకు మాస్టర్ ట్రైనర్ లతో అవగాహన, శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి అధికారులు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ప్రతి ఒక్క అధికారి కేటాయించిన బాధ్యతలను విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. తమ ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో రెండు విడతలలో జరగనున్న ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల వివరాలను అదనపు కలెక్టర్ అధికారులకు వివరించారు. ఎన్నికల షెడ్యూలు ప్రకారం అధికారులు ఎన్నికల నిబంధనల అమలు, ఎన్నికల లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిశీలన, చెక్ పోస్టు ఏర్పాటు చెక్ పోస్టు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్ లతో ఎన్నికల విధానం పర్యవేక్షణ చర్యలు రికార్డుల పరిశీలన వ్యయ పరిశీలన విధానం అధికారులకు సమగ్రంగా శిక్షణ ఇచ్చారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, సర్వే లైన్స్ టీంలు తక్షణం విధుల్లో కి వచ్చి ప్రజల్లో ఎన్నికల పట్ల నమ్మకం కలిగించేలా పనిచేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే వెంటనే క్షేత్రస్థాయిలోకి సంబంధిత టీంలు వెళ్లి వాస్తవాలను పరిశీలించి, ఏం సి సి కోడ్ నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎస్ సి కార్పొరేషన్ అధికారి రామాచారి , రెవెన్యూ శాఖ అధికారులు , ఎన్నికల విభాగం అధికారులు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.


## బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**-గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్**



**అందోలు, అక్టోబర్07 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద చదువుతున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు సంబంధించిన 210 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ తెలంగాణ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ సభ్యసాచి ఘోష్ గారికి, తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ గారికి వేరువేరుగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణం బైపాస్ రోడ్డు డి.ఆర్.డి.ఏ లో గల గిరిజన బాలికల హాస్టల్ లో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చెయ్యాలని, చౌటకూర్ మండలం బొమ్మరెడ్డి గూడెంలో 3వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలను ఇంటర్మీడియట్ వరకు చేయాలని, మంగళవారం నాడు హైదరాబాద్ లోని దామోదర సంజీవయ్య భవన్ లో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు కలిసి వినతి పత్రం అందజేసిన సందర్భంగా జైపాల్ నాయక్ అన్నారు.

## వీధి కుక్కల స్వైర విహారం.. స్థానికుల్లో ఆందోళన



**తూప్రాన్ ప్రజాజ్యోతి అక్టోబర్ 7**తూప్రాన్ మండలం కోనాయిపల్లి పీ.బి గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి. కాలనీలలో గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్ర వాహనదారులను వెంబడించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేతెత్తుతున్నారు. రాత్రి సమయాలలో సైతం రోడ్లపైకి వచ్చి నడుచుకుంటూ వేళ్లే వారిపై వీధి కుక్కలు దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వీధి కుక్కల స్వైర విహారంపై స్పందించి నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరతున్నారు.

# ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వాహనే లక్ష్యం

**జిల్లా ప్రజలు ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి ఉండాలి..**
**ఎన్నికల విధుల గురించి జిల్లా పోలీసు అధికారులకు, లీగల్ అడ్వైజర్ రాములు గారి ద్వారా శిక్షణ తరగతులు జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**



సంగారెడ్డి అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి) స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో, జిల్లా పోలీసు యాత్రయంగం అప్రమత్తం అయిందని, జిల్లా వ్యాప్తంగా ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి జిల్లా పోలీసు శాఖ అన్ని రకాలుగా సమాయత్నం అవుతుందని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంభందించి సీనియర్ ఫ్యాకల్టీ, లీగల్ అడ్వైజర్ రాములు గారి ద్వారా జిల్లా పోలీసు అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా లీగల్ అడ్వైజర్ రాములు గారు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తన నియమావళిలోని ప్రతి అంశాన్ని కూలంకషంగా చర్చించి, ఏ రకమైన ఉల్లంగాణలు ఏ సెక్షన్ల క్రిందకు వస్తాయని, ఎన్నికల విధులలో ఉన్న అధికారులు చేయవలసిన, చేయకూడని విధుల గురించి వివరిస్తూ.., అధికారులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లా నలుమూలల అంతర్ రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్ధవంతంగా అమలు పరుస్తూ.., ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం మరే ఇతరములు అక్రమ రావాణ జరగకుండా నివారించడం జరుగుతుంది అన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిని ముందస్తుగా బౌండ్ ఓవర్ చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. జిల్లా ప్రజలు ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలని, ఎవరు కూడా ఇతర పార్టీలను గాని వ్యక్తులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయరాదని, సోషల్ మీడియాలో పోస్టులు పట్టరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, డిఎస్పీ లు సత్యయ్య గౌడ్, వెంకట రెడ్డి, ప్రభాకర్, సైదా నాయక్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్- ఇన్స్పెక్టర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టిక ఆహారంగా రాగి జావా పంపిణీ

: ఎంఈవో నాగారం శ్రీనివాస్

**సిర్గాపూర్ అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని అంతర్గాం ఎంపియూపిఎస్ పాఠశాలను ఎంఈవో నాగారం శ్రీనివాస్ మంగళవారం నాడు సందర్శించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న రాగి జావా పంపిణీ నీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ...శ్రీ సత్య సాయి అన్న పూర్ణ సేవ ట్రస్ట్ వారి సహకారంతో పేద పిల్లలలో ఉన్న పౌష్టిక ఆహార లోపంను నివారించుటకు నల్లబెల్లం, రాగి పిండితో చేసిన జావా వారిలో ఏర్పడుతున్న ఎనిమిక్ లోపం, పౌష్టికాహార లోపాలను సరిచేయుటకు, ఉదయం తినిరాకుండా వచ్చే విద్యార్థుల కొరకు అల్పాహారంగా ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థులు బుజించి (తిని) చాలా రుచి కరంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్,



ఉపాధ్యాయులు, సిఆర్పి శివ కుమార్ పాల్గొన్నారు.

# హత్య కేసులో ముగ్గురు అరెస్ట్

తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్



**చేగుంట ప్రజాజ్యోతి అక్టోబర్ 07** మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామానికి చెందిన ఉప్పరి యాదగిరి హత్య కేసును పోలీసులు ఛేదించారు.పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్యకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ,మంగళవారం రామయంపేట సర్కిల్ కార్యాలయంలో స్థానిక విలేకరుల సమావేశంలో తెలిపారు.సోమవారం చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో ఉప్పరి యాదగిరి హత్యకు గురయ్యారు. దీంతో విచారణ చేపట్టగా మృతుడి గ్రామంలో తన బంధువుల గొడవల వల్లే హత్యకు కారణమని నిర్ధారించినట్లు తెలిపారు. దొంగతనం కేసులో ఇరికించడం, వేధింపులే హత్యకు దారితీశాయని తెలిపారు. ఉప్పరి శ్యాములు, రాములు, ఎల్లం, అనే ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలిస్తున్నట్లు తూప్రాన్ డీఎస్పీ నరేంద్ర గౌడ్ ,తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్ చిన్న శంకరం పేట ఎస్సై నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు లేదు

-మంత్రి దామోదర చొరవతో
ప్రతీ గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి
-మేము ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తాం
-రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా
అందోలులో పనులు జరుగుతున్నాయి
-రేపు జరగబోయే ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుచుకుంటాం
-పది సంవత్సరాలలో బిఆర్ఎస్ అందోలులో
ఏం అభివృద్ధి చేసిందో బిఆర్ఎస్ నాయకులు చెప్పాలి
-పండుగ పేరుతో రాజకీయాలు చేయడం సిగ్గుచేటు
-అందోలు అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారు
-దసరా అలయ్ బలయ్ లో హరీష్ చేసిన
అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ శ్రేణులు



**అందోలు, అక్టోబర్07, (ప్రజా జ్యోతి):** మంత్రి దామోదర చొరవతో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అందోలులో ప్రతీ గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు లేదని కాంగ్రెస్ శ్రేణులు విమర్శించారు. సోమవారం జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు మీడియా సమావేశం నిర్వహించి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలపై విమర్శనాస్త్రాలు సంధించారు. మేము ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తాం కానీ అభివృద్ధి పై అక్కసుతో మాట్లాడే బిఆర్ఎస్, బిజెపి నాయకులకు చెప్పాల్సిన పనిలేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అందోలులో పనులు జరుగుతున్నాయన్నారు. లోకల్ నాయకుల తప్పిదాలతోనే అందోలు అభివృద్ధి కుంటుపడిందని పది సంవత్సరాలలో అందోలు రోడ్డపై తట్టెడు మట్టి పోయని మీరు అందోలు అభివృద్ధి గురించి మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. పండుగ పూట రాజకీయాలు మాట్లాడుతున్నారు. నైతిక విలువలు దిగజారి మాట్లాడడం తప్పన్నారు. మీరు మాతో వస్తే ప్రతీ గ్రామంలో దామోదర రాజనర్సింహ ఆద్వర్యంలో అందోలులో జరిగిన పనులు చూపిస్తం. ఇచ్చిన మాట మీద నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. దోపిడి తప్ప అభివృద్ధి పట్ల అవగాహన లేని పార్టీ బిఆర్ఎస్ అన్నారు. ఉనికిని కోల్పోతున్నామనే అక్కసుతోనే బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నరు. కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చెస్తున్నరు. జోగిపేట పట్టణాన్ని, అందోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు దామోదర ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఏ మండలాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో అభివృద్ధి కి కేరాఫ్ అడ్రస్ అయిన దామోదర రాజనర్సింహ కు పూర్తి అవగాహన ఉందన్నారు. అభివృద్ధి పై అసహనంతో మాట్లాడే మీ ప్రయత్నాలు ఫలించవన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ శేరి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, పిసిసి మెంబర్ కిషన్, మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, శేషారెడ్డి, నిమ్మ రమేష్, రమేష్ జోషి, డిగంబర్, అందోల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు సురెందర్ గౌడ్, శివశంకర్, చిట్యాల మదు, మాజీ ఎంపిటీసీ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.